జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 27 జనవరి 2026 పేజీలు : 14






2 లో..

ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వాముల
# కళ్యాణం కమనీయం..రమణీయం.

- శివనామస్మరణం మోగిన చెరువుగట్టు
- ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం- పుష్ప దంపతులు



**నార్కట్ పల్లి, జనవరి 26 ( ప్రజా జ్యోతి )**

: ప్రముఖ సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు గ్రామంలో సోమవారం తెల్లవారుజామున అర్చక బృందం వేద మంత్రాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం- పుష్ప దంపతులు ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. స్వామివారి కల్యాణ వేడుకను తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి, తమ ముక్కులను చెల్లించుకున్నారు. చెరువు గట్టుపై గతంలో 15 సంవత్సరాల క్రితం వచ్చిన జనం, 2026వ సంవత్సరంలో పాల్గొన్నారని ఆలయ...మిగతా 2లో

## సాగర్ సందర్శించిన సబ్ కలెక్టర్



**నాగార్జునసాగర్,జనవరి,26 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నాగార్జున సాగర్ జలాశయంలో లాంచీలో విహరించారు అనంతరం నాగార్జునసాగర్ డ్యాం ను,బుద్ధ వనాన్ని సందర్శించారు వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. బుద్ద వనం లోని మహా స్తూపములో ఉన్న ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్దవనం కండువాలతో వారిని సత్కరించారు,వీరితోపాటు రెవెన్యూ ప్రోటోకాల్ అధికారి దండా శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ .

**నడిగూడెం ,జనవరి 26 ,ప్రజా జ్యోతి:**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నడిగూడెం లోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో వివిధ వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు విద్యార్థులు భరతమాత ,నేవీ మిలటరీ, పోలీస్, నౌక, వాయు సేన ,అధికారులుగా వేషధారణలో పాల్గొనడం ఆకట్టుకుంది. జాతీయ జెండా మూడు రంగులను పోలిన దుస్తులను ధరించిన చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు .ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతు లను పాఠశాల కరస్పాండెంట్ బుస మహేష్ ప్రిన్సిపల్ బుస్సా సులోచన అందజేశారు . పదో తరగతి వార్షిక ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిరాజ్ సైదులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల నిర్వహణలో ఉత్తమ సేవకు అవార్డు......

**మోతె జనవరి 26 (ప్రజా జ్యోతి):**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పి, ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో విశేష సేవలు అందించిన మోతె ఎమ్మార్వో వెంకన్న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు...



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కోదాడ టౌన్, జనవరి 26 ( ప్రజా జ్యోతి):**

కోదాడ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు మరువలేనివని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, మహిళా మండలి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, గ్రంథాలయం, మండల సమాఖ్య కార్యాలయం, మున్సిపాలిటీ ఎమ్మార్వో ఆర్డీవో మండల పరిషత్ కార్యాలయాల్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. కోదాడ పబ్లిక్ క్లబ్ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మునుగోడు జనవరి 26 :( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు..దేశం కోసం ప్రతి ఒక్కరు తమ సమయాన్ని కేటాయించాలని ,యువత దేశాభివృద్ధికోరకు తోడ్పడాలన్నారు..భారత రాజ్యాంగాన్ని గౌరవించలన్నారు..ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వేషాదరణ ఆకట్టుకుంది..అధ్యక్షులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,గౌరవ అధ్యక్షులు గాదరి శరణార్థి,పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి బిక్షం గౌడ్,గోలి రామదాసు, బొల్లు సైదులు, ముచ్చపోతుల శ్రీకాంత్,సిరిగమల్ల రమేష్,పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,పెరుమాళ్ళ రాజీవ్,పెరుమాళ్ళ శ్రీరామ్ కుమార్,గంగుల కృష్ణయ్య,కట్ట నరసింహ,గాదరి దశరథ,ముచ్చపోతుల భరత్,గాలి జీవన్,ముచ్చపోతుల పవన్.పందుల పర్వతాలు,దుబ్బ భాస్కర్,అయితరాజు సత్యం, జట్టగొని వెంకన్న,రెడ్డిమళ్ళ వెంకన్న,దుబ్బ అనీల్, పెరుమాల్ల రాము,చింతపల్లి వినయ్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామస్థులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్యపరిచే సందేశాలతో జ్యోతి క్యాలెండర్ రూపకల్పన.

**నిష్పక్షపాత వార్తా కథనాలతో ప్రజల నమ్మకం సంపాదించిన జ్యోతి పత్రిక.**

**నిజాయితీ గల జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనం జ్యోతి పత్రిక. జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్.**

**నడిగూడెం, జనవరి 26, ప్రజా జ్యోతి:**

ప్రజా సమస్యలే కేంద్ర బిందువుగా, ప్రజాస్వామ్య పరిరక్షణే నిరంతరం ముందుకు సాగుతున్న జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం మండల కేంద్రంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగల జర్నలిజాన్ని కొనసాగిస్తున్న జ్యోతి పత్రిక మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుతూ ఈ క్యాలెండర్ ను ప్రజలకు అంకితం చేసిందని కేవలం వార్తలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాలతో మమేకమై వారి కష్టనష్టాలను అక్షరాలా ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. ముఖ్యంగా గ్రామీణ సమస్యలు, రైతు సమస్యలు, బడుగు బలహీన వర్గాల గొంతుకగా జ్యోతి పత్రిక నిరంతరం పోరాడుతుండడం అభినందనీయమని అన్నారు.. మేధావులు, సామాజిక కార్యకర్తలు జ్యోతి పత్రిక జర్నలిజంలో విలువలకు ప్రాధాన్యత ఇస్తూ, నిష్పక్షపాత వార్తా



కథనాలతో ప్రజల నమ్మకాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఆధునిక కాలంలో వాణిజ్య ధోరణులు పెరిగినప్పటికీ, ప్రజల పక్షాన నిలబడే పత్రికగా జ్యోతి తన ప్రత్యేకతను నిలుపుకుంటుందని కొనియాడారు. రానున్న రోజుల్లో మరింత ప్రజోపయోగ కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను అక్షరాల రూపంలో నిలిపే జ్యోతి పత్రిక మరిన్ని సంవత్సరాలు ప్రజాస్వామ్యానికి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ పాత్రికేయులు ఎండి అఫ్జల్, తంగేళ్ల లింగయ్య, మందుల రాంబాబు, ఉపేందర్, రఫీ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, వార్డు సభ్యులు దున్న మనీషా, విజయ కుమారి, కాసాని శైలజ, మాజీ సర్పంచ్ దున్న సుధాకర్, గుండు శ్రీను, ఎస్కే జలీల్, అనంతల మహేష్, మేకల గంగరాజు, మేకల వీరబాబు, వల్లెపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వాముల కళ్యాణం కమనీయం..రమణీయం.

– శివనామస్ఫలం మోగిన చెరువుగట్టు

– ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం– పుష్ప దంపతులు



(మొదటి పేజీ తరువాయి)

ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఉప సర్పంచ్, జలంధర్ రెడ్డి, ఆలయ చైర్మన్ వారాల రమేష్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మర్రి లింగస్వామి, ఇడుపుల సంపత్ కుమార్, అర్చకులు పోతుల పాటి రామలింగేశ్వర శర్మ, ఎల్లెందుల కిట్టు, వడ్డే భూపాల్ రెడ్డి, డీఎస్పీ శివరాం రెడ్డి, సిఐ నాగరాజు, ఎస్సై. విష్ణు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హాలియా,జనవరి26(ప్రజా జ్యోతి)**

హాలియా పట్టణంలోని ఆకాంక్ష ప్లేవే స్కూల్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు మహానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.జాతీయ గీతాలాపన గావించారు. కరస్పాండెంట్ మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని చాటుతూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, ప్లేవే స్కూల్ ప్రిన్సిపాల్ కూరపాటి దేనిజా,మహమ్మద్ కరీం ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**రామన్నపేట జనవరి 26 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో యువ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్, ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినా అనంతరం ప్రభుత్వ పాఠశాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగఫలం ఈ నాడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రం అని ఈరోజు మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా ఆలోచన చేసి గొప్ప రాజ్యాంగం రచించి మనకు ఈరోజు ఈ హక్కులు కల్పించాడు అని అలాంటి మనం ఈ భారతదేశ సౌరభౌమత్వాన్ని, స్వేచ్ఛ స్వతంత్రాన్ని గౌరవిస్తూ రాబోయే పౌరులను ఈ దేశానికి నేటి బాలలే, రేపటి పౌరులు, అన్న నినాదంతో అందించాల్సిన అవసరం ఉన్నది అంటూ ఈ సందర్భంగా పలు అంశాలు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు, అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్పంచ్ బహుమతులు అందజేసి దాతగా నిలిచారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముసుకు వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ బైకా ని ,ఉమా మహేష్ యాదవ్, వార్డు సభ్యులు, గోగు ప్రమీల రమేష్, కనుకు మల్లేశం, మేడి ఆంజనేయులు దేవి, నేరటిమాన సురేష్ యాదవ్,కడారి పావని పాపయ్య, గోగు సురేష్ యాదవ్, చిరగోనో శిల్పా నవీన్ యాదవ్, వనం అండాలు యాదగిరి, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి,మహిళా సంఘం అధ్యక్షురాలు పబ్బు జ్యోతి, అంతటి దనమ్మ, వి బి కే భోగ సంధ్య, అంగన్వాడీ టీచర్, బత్తుల వసంత, ఆశా వర్కర్ జెల్లా పారిజాత, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామ యువత గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కస్తాల గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి సన్మాన కార్యక్రమం




**చండూరు జనవరి 26(ప్రజా జ్యోతి)**

చండూరు మండలం కస్తాల గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సందీప్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్--3 ఫలితాల్లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించిన సందర్భంగా, సోమవారం బీఆర్?ఎస్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. బీఆర్?ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మరబోయిన వెంకన్న మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శిగా తక్కువ సమయంలో విధులు నిర్వర్తించిన అందరితో కలుపుగోలుగా ఉంటూ తమ యొక్క సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచడంలో సందీప్ సఫలమయ్యారని అన్నారు. వారు ఏ స్థాయిలో ఉన్న ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు వార్డు సభ్యులు దోటి శ్రీనివాస్, బొమ్మరబోయిన కవిత, ఆములూరి అశోక్, బొమ్మరబోయిన పావని, మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన వెంకటేశం, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు, బొమ్మరబోయిన రమేష్ , గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా పాలకవర్గం

**చింతపల్లి జనవరి 26(ప్రజాజ్యోతి**

)గణతంత్ర దినోత్సవం సందర్భంగా చింతపల్లి మండలంలోని మధనాపురం గ్రామపంచాయతీలో పాలకవర్గం చిన్నారులకు అండగా నిలిచారు.ముందిగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అంగన్వాడీ చిన్నారులకు పలకలు,వాటర్ బాటిల్లు పంపిణీ చేయగా,ప్రాథమిక పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్కూలు బ్యాగులను ఉచితంగా పంపిణీ చేసినట్లు సర్పంచి జంగిటి విజయలక్ష్మి శ్రీనివాస్ తెలిపారు.అనంతరం సర్పచి మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దేశంలోని మహామేధావులు అందరూ దాదాపు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారే ఉన్నారని చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు.అనంతరం అంగన్వాడీ టీచర్ మమత మాట్లాడుతూ గ్రామంలోని ఉన్న చిన్నారులకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని తెలిపారు.గ్రామంలోని ఎవరైనా చిన్నారులను ప్రయివేటు పాఠశాలకు పంపే బదులుగా అంగన్వాడీ కేంద్రానికి పంపాలని కోరారు.ప్రీస్కూల్ పిల్లలకు సెంటర్ లోనే బియ్యం,పప్పు కూరగాయలతో వండిన పోషకాహారం ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచి జంగిటి విజయలక్ష్మి శ్రీనివాస్,ఉప సర్పంచి ఆడెపు శేఖర్,వార్డు సభ్యులు,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అరుణ, పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఎగురవేసిన బాలాజీ నగర్ పంచాయతీ సెక్రెటరీ తిరుపతమ్మ



**దేవరకొండ,పీ ఏ పల్లి జనవరి 26,(ప్రజా జ్యోతి):**

బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో సోమవారం రోజున గణతంత్ర దినోత్సవం వేడుకలను కనుల పండుగగా నిర్వహించారు బాలాజీ నగర్ గ్రామ సర్పంచ్ కిషన్ నాయక్ మరియు ఉప సర్పంచ్ భారతి హనుమంతు ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ తిరుపతమ్మ జెండాను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావులు తమ ప్రాణాలను కోల్పోవడం వల్ల మనం స్వసంత్రం ని సాధించుకున్నాం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం మూలంగా ఈరోజు మనం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు ఎంతోమంది మహానుభావులు భారత రాజ్యాంగాన్ని రచించడానికి కృషి చేయడం వల్లే ఈరోజు ప్రజాస్వామ్యం భారతీయ వ్యవస్థ నడుస్తుందని తెలిపారు. అనంతరం సర్పంచ్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అంటే నాటి పాలకులచే విముక్తి చెంది ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకుని చేత పరిపాలన సాగడం అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని అందిపుచ్చుకొని యువత నేడు దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భారతి హనుమంతు, గుడి చైర్మన్ బిచ్య నాయక్,స్కూల్ ప్రిన్సిపాల్ మూన. మాజీ సర్పంచ్ పార్వతి ఎంకన్న. వార్డ్ నెంబర్లు. అంజలి కుమార్. దంజా. శంకర్. అంజలి శ్రీను. హథీరాం. చిట్టి కిషన్. రవి. రమేష్. జయమ బోడ లక్ష్మన్ మరయు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మునగాల, జనవరి 26 (ప్రజా జ్యోతి):**

మునగాల మండలంలోని 22 గ్రామపంచాయతీల పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో దేశభక్తి వాతావరణం నెలకొంది. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాముఖ్యతను వివరించారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే మండల స్థాయిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ సరిత, పోలీస్ స్టేషన్?లో ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సీఐ కార్యాలయంలో సీఐ రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ రవీందర్, గ్రంథాలయంలో సర్పంచ్ నల్లపాటి ప్రమీల, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి బుంగరాజు, సహకార సంఘ సొసైటీలో పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ సేవలను మరింత బాధ్యతాయుతంగా ప్రజలకు అందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ వేడుకలలో ఆయా గ్రామాల గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు, మండల అధికారులు, గ్రామ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండల వ్యాప్తంగా నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శాంతియుతంగా, ఘనంగా ముగిశాయి.



# రాజ్యాంగ బాటలో నడిచి ఉన్నతాధికారులుగా ఎదగాలి.. అల్లం ప్రభాకర్ రెడ్డి

**మునగాల, జనవరి 26 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల కేంద్రంలో ఉన్న ట్రినిటీ హైస్కూల్ (ఇం.మీ)లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జండా వందన కార్యక్రమానికి మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగ బద్ధంగా ఎదిగి, ఉన్నత చదువులు అభ్యసించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయి అధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, బాధ్యతలను ప్రతి విద్యార్థి తెలుసుకుని ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా చారిటీ హోమ్ చైర్మన్ డేవిడ్ రాజు నాయక్, బెతస్దా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుర్గం ప్రభాకర్ పాల్గొన్నారు. వారు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగ బద్ధమైన విలువలను తెలుసుకుని తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్రీమతి జానకి వనజ అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ముల్లంగి జాకబ్ రాజు, ఉపాధ్యాయ బృందం కె. వీరాస్వామి, మహమ్మద్, వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాంప్రదాయ పండుగలకు పెద్దపీట

## మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్



**మునగాల, జనవరి 26 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గ్రామాభివృద్ధితో పాటు మన సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ ఎంతో అవసరం. అభివృద్ధి అనేది కేవలం మౌలిక వసతులకే పరిమితం కాకుండా మన సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లడమే" అని అన్నారు. అలాగే "మన గ్రామపంచాయతీ -- మన సంస్కృతి" కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం దసరా పండుగకు ముందు తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను గ్రామంలోని మహిళలు నిర్వహిస్తున్నారని తెలిపారు. "ఈ సంవత్సరం నుంచి గ్రామంలోని మహిళలందరూ కలిసి ఒకే చోట బతుకమ్మ పండుగను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. దీనివల్ల గ్రామంలో ఐక్యత మరింత బలపడుతుంది" అని ఆమె పేర్కొన్నారు.ఇంకా మాట్లాడుతూ, "గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలంటే గ్రామదేవతల ఆశీస్సులు ఎంతో అవసరం. గ్రామదేవతల పండుగలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తాం" అని సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మునగాల గ్రామ మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈధరావు, కాసర్ల శ్రీనివాస్, యుగంధర్ రెడ్డి, గంధం సైదులు, సెట్టిగిరి, చింతకాయల నాగరాజు, వల్లోజు నరసింహారావు, పంది జానీ, లంజపల్లి శ్రీను, ఎస్కే గౌస్, గుండు నాగేశ్వరరావు, అక్కినపల్లి రవి, వల్లోజు వెంకటకృష్ణ, గండు అంజయ్య, కొండా రామాంజి, శర్మ, అనంతు మైసయ్య, మండల శ్రీను (ఆర్.ఎం.పి), పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గ్రామ సర్పంచ్ మొగలగాని నరసింహులు



**ఆలేరు జనవరి 26( ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచి మొగలగానీ నర్సింలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం జాతీయగీతం పాడారు. పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల తరపున నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపసర్పంచ్ మౌనిక, ఏఎంసీ చైర్మన్ కౌసల్య, పాల సొసైటీ చైర్మన్ పరశురాములు, పంచాయతీ కార్యదర్శి కనకరాజు, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్ యధాలక్ష్మి, యువకులు మహిళలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మునగాల, జనవరి 26 (ప్రజా జ్యోతి):

మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినమని పేర్కొన్నారు. భారతదేశం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన చారిత్రక దినమని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్



కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈధరావు, కాసర్ల శ్రీనివాస్, గంధం సైదులు, సెట్టిగిరి, చింతకాయల నాగరాజు, వల్లోజు నరసింహారావు, పంది జానీ, లంజపల్లి శ్రీను, ఎస్కే గౌస్, గుండు నాగేశ్వరరావు, అక్కినపల్లి రవి, వల్లోజు వెంకటకృష్ణ, గండు అంజయ్య, కొండా రామాంజి, శర్మ, అనంతు మైసయ్య, మండల శ్రీను (ఆర్.ఎం.పి) తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేత



ఆలేరు జనవరి 26( ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామం లో ఇటీవల నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో విజేతలుగా పొందిన క్రీడాకారులకు బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నరేష్ నాయక్ సోమవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ పోలీసు ఆఫీసర్‌గా మునగాల సీఐ రామకృష్ణారెడ్డి

మునగాల జనవరి 26 (ప్రజా జ్యోతి):

జిల్లా ఉత్తమ పోలీసు ఆఫీసర్?గా ఎంపికైన మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, స్నేహశీలి అధికారిగా పేరు పొందిన సీఐ రామకృష్ణారెడ్డికి ఈ అవార్డు రావడం పట్ల పోలీసు శాఖతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.




## గాంధీజీ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నాంపల్లి, జనవరి,26(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ కర్నాటి నాగరాజు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మహనీయుల వేషధారణలతో వీధిలో తిరుగుతూ దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడవాలని, దేశానికి వారు చేసిన సేవను కొనియాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామల వెంకటేశం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

దేవరకొండ,పీ ఏ పల్లీ జనవరి 26,(ప్రజా జ్యోతి):

పెద్ద గుమ్మడం గ్రామపంచాయతీలో సోమవారం రోజున గణతంత్ర దినోత్సవం వేడుకలను కనుల పండుగగా నిర్వహించారు పెద్ద గుమ్మడం గ్రామ సర్పంచ్ బోమ్ము వెంకటేష్ మరియు ఉప సర్పంచ్ రవణంపల్లి వెంకటమ్మ



ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ విష్ణు జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావులు తమ ప్రాణాలను కోల్పోవడం వల్ల మనం స్వసంతంత్రం సాధించుకున్నాం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం మూలంగా ఈరోజు మనం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు ఎంతోమంది మహానుభావులు భారత రాజ్యాంగాన్ని రచించడానికి కృషి చేయడం వల్లే ఈరోజు ప్రజాస్వామ్యం భారతీయ వ్యవస్థ నడుస్తుందని తెలిపారు. అనంతరం సర్పంచ్ బోమ్ము వెంకటేష్ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మరయు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమానికి మరో అడుగు...

## పబ్లిక్ టాయిలెట్ నిర్మాణంతో ప్రజలకు కలగనున్న ఉపశమనం

### హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



తుంగతుర్తి, జనవరి 26, (ప్రజా జ్యోతి):

తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రజలు, ప్రయాణికులు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యకు పబ్లిక్ టాయిలెట్ నిర్మాణంతో శాశ్వత పరిష్కారం లభించనుంది. అందులో భాగంగా ప్రజా సంక్షేమానికి తుంగతుర్తి మండల కేంద్ర సర్పంచ్ మల్లెపాక సాయిబాబా మరో అడుగు ముందుకు వేశారు.స్వచ్ఛ భారత్ లో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి సోమవారం స్థానిక సర్పంచ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పబ్లిక్ టాయిలెట్ లేకపోవడం వల్ల వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రయాణికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా వివిధ పనుల నిమిత్తం ముఖ్యంగా ప్రతివారం నిర్వహించే వారాంతపు సంతకు తుంగతుర్తి పట్టణానికి వచ్చేవారు టాయిలెట్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు.ప్రధాని మోడీ స్వచ్ భారత్ కార్యక్రమం లో భాగంగా టాయిలెట్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. త్వరితగతిన టాయిలెట్ నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజల సమస్యను గుర్తించిన సర్పంచ్ పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు సంకినేని రవీందర్ రావు, ఉపసర్పంచ్ శ్రీను,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కోదాడ శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్?కు ఉత్తమ సేవ పురస్కారం



కోదాడ టౌన్,జనవరి 26 ( ప్రజా జ్యోతి):

కోదాడ మున్సిపాలిటీలో శానిటరీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ తన సేవలకుగాను ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానం చేశారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పారిశుధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో సురేష్ చూపిన నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారం అందజేశారు. ముఖ్యంగా స్వచ్ఛత కార్యక్రమాలు, డ్రెయినేజీ నిర్వహణ, పారిశుధ్య కార్మికుల సమన్వయంతో పని చేయడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజారోగ్యం కోసం శానిటరీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, అంకితభావంతో పనిచేసే ఉద్యోగులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని సురేష్?కు సూచించారు.అవార్డు అందుకున్న సురేష్ మాట్లాడుతూ... తనకు ఈ గౌరవం లభించడం ఎంతో ఆనందంగా ఉందని, మున్సిపల్ కమిషనర్, ప్రజాప్రతినిధులు, సహచరుల సహకారంతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని అన్నారు. ముందుకూ ఇదే విధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

దేవరకొండ,పీ ఏ పల్లీ జనవరి 26,(ప్రజా జ్యోతి):
తిరుమలగిరి గ్రామపంచాయతీలో సోమవారం రోజున గణతంత్ర దినోత్సవం వేడుకలను కనుల పండుగగా నిర్వహించారు పెద్ద తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు మరియు ఉప సర్పంచ్ ఓర్సు రవి కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ మధు జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ?భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, మనకంటూ సొంత చట్టాలు లేవు. అప్పట్లో బ్రిటిష్ వారు రూపొందించిన చట్టాల ద్వారానే పాలన సాగేది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ రూపొందించిన భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి వచ్చింది. ఆ రోజుతో భారత్ ఒక "సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర" రాజ్యంగా అవతరించింది.అని వారు తెలిపారు
అనంతరం సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అంటే నాటి పాలకులచే విముక్తి చెంది ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకుని చేత పరిపాలన సాగడం అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని అందిపుచ్చుకొని యువత నేడు దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మరయు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# రాజ్యాంగ స్ఫూర్తితోనే గ్రామ వికాసం -- సర్పంచి కురిమిళ్ళ కవిత శ్రీను



గుండాల, జనవరి 26 (ప్రజా జ్యోతి):
గుండాల మండల పరిధిలోని వెల్మజాల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచి కురిమిళ్ళ కవిత శ్రీను జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కురిమిళ్ళ కవిత శ్రీను మాట్లాడుతూ, "మహనీయుల త్యాగాల ఫలితంగా మనకు లభించిన స్వాతంత్ర్యాన్ని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి పౌరుడు అనుభవించేలా చూడటం మన బాధ్యత. వెల్మజాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి" అని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలని,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉప సర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# చెరువుగట్టు కళ్యాణం లో టికెట్ తీసుకున్న కంకణం కూడా కట్టలేదు...

### - చెరువుగట్టు ఈవో సల్వాది మోహన్ బాబును అడిగిన భక్తులు

నార్కట్ పల్లి, జనవరి 26( ప్రజా జ్యోతి ):
సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం పుష్ప దంపతులు అందజేశారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గత 15 సంవత్సరాల క్రితం కళ్యాణమాసంలో పాల్గొన్నారు. తాజాగా 2026 సంవత్సరం ఇదే రోజున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనమిచ్చిన అధికారులు మాత్రం భక్తులకు సరైన సౌకర్యం కల్పించడంలో విఫలమయ్యారు. కళ్యాణం లో పాల్గొని భక్తుల దంపతులకు రుసుముగా వేయి రూపాయలు రసీదులు వసూలు చేసి, కళ్యాణ మండపంలో భక్తులకు కనీసం, కంకణం కూడా కట్టకపోవడంతో, ఆలయ కళ్యాణ మండపంలో బూజు పట్టిన వస్తువులను అమర్చడంలో భక్తులు గమనించి, ఆలయ ఈఓ ను సల్వాది మోహన్ బాబును కోరగా, కళ్యాణానికి మేము సైతం మా దంపతులు వెయ్యి రూపాయలు కట్టామని, పెరిగి పంచాయతీకి దారి తీసింది. దీంతో ఆలయ సిబ్బంది భక్తులను ఆలయం నుండి బయటకు నెట్టివేశారు. పూతలపాటి రామలింగేశ్వర శర్మ పాల్గొన్నారు.



# భారతదేశ ప్రజల గుండెచప్పుడు రాజ్యాంగం

## జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి, మహమ్మద్ గౌస్ బాషా



**తుంగతుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి):**

భారత రాజ్యాంగం దేశానికి గుండెకాయ లాంటిదని ఇది ప్రజాస్వామ్యానికి పౌరుల హక్కులకు దేశ సమగ్రతకు మూలాధారం లాంటిదని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహమ్మద్ గౌస్ పాషా అన్నారు.సోమవారం కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఎందరో తమ ప్రాణ లను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారని వారు సాధించిన స్వాతంత్రం కోసం వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు.తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ... దేశంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పలాలను అనుభవిస్తున్నప్పుడు ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలి అని అన్నారు. రాజకీయ వ్యవస్థ, న్యాయ వ్యవస్థతోపాటు పోలీసు, ప్రెస్ నిజాయితీగా పని చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించామని ఈ పోటీల్లో గెలుపొందిన జడ్జి టీంకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ పర్వీన్, సెక్రటరీ రవికుమార్, సీనియర్ న్యాయవాదులు కుమారస్వామి, సత్యనారాయణ, హరిచరణ్, రాజా రామ్, చంద్రమౌళి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుండాల, జనవరి 26 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సోఫియా, ఉప సర్పంచ్ పెద్దిరాజు ఆధ్వర్యంలో సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్ మాట్లాడుతూ, అనేక మంది మహనీయుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని గుర్తుచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని, రాజ్యాంగ స్ఫూర్తితోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం అందరికీ సమానంగా అందేలా చూడటం ప్రతి పౌరుడి బాధ్యతని ఆయన తెలిపారు. బ్రాహ్మణపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పశువైద్యాధికారి డాక్టర్ సురేంద్రకు జిల్లా ఉత్తమ సేవా పురస్కారం




కోదాడ రూరల్. జనవరి 26( ప్రజాజ్యోతి )కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలోని ప్రాథమిక పశు వైద్యశాలలో పశువైద్య శస్త్రచికిత్సకులుగా పనిచేస్తున్న డాక్టర్ సిరిపురపు సురేంద్ర గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రమును అందుకున్నారు.డాక్టర్ సురేంద్ర గత 9 సంవత్సరాలుగా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖలో విశేష సేవలందిస్తున్నారు. నారాయణపేట జిల్లాలో 3 ఏళ్లు, సూర్యాపేట జిల్లాలో 6 ఏళ్లుగా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం కాపుగల్లులో గడిచిన 4 ఏళ్లుగా సేవలందిస్తూనే, అనంతగిరి మండల పశువైద్యాధికారిగా అదనపు బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.కేవలం కార్యాలయానికే పరిమితం కాకుండా, అత్యవసర సమయాల్లో కోదాడ మరియు అనంతగిరి మండలాల్లోని మారుమూల గ్రామాలకు సైతం వెళ్లి పశువులకు ప్రాణదానం చేస్తున్నారు. పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణ. మండల వ్యాప్తంగా అన్ని రకాల టీకాల కార్యక్రమాలు, నట్టల నివారణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పశు పోషకులకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారు.తన సేవలను గుర్తించి అవార్డు అందించడం పట్ల డాక్టర్ సురేంద్ర హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో పశుపోషకుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. అవార్డు రావడం పట్ల కాపుగల్లు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

దేవరకొండ, జనవరి, 26(ప్రజా జ్యోతి ) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ కార్యకర్తలు భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో, జాతీయ గీతాలాపనతో ప్రారంభమైంది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎబివిపి తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ హాజరయ్యారు. వారు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, భారత రాజ్యాంగ విలువలను యువత ఆచరించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని, దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎబివిపి దేవరకొండ నగర కార్యదర్శి పగిళ్ల విక్రమ్, జాయింట్ సెక్రెటరీ గుండాల శివరామరాజు, యలమల హేమ సుందర్, కైలాష్, వినయ్, దమ్మోజు అమితేష్, రాము, సుజాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు రూ. 40 వేల విలువైన వాటర్ ప్లాంట్ బహుకరణ..

మాజీ సర్పంచ్ జ్ఞాపకార్థం వాటర్ ప్లాంట్ విరాళం..

కోదాడ రూరల్. జనవరి 26( ప్రజాజ్యోతి)

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రెడ్ల కుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులోకి వచ్చింది. గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ చిత్తలూరి వెంకయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు చిత్తలూరి కోటేశ్వరరావు, పిచ్చయ్య రూ. 40 వేల విలువైన వాటర్ ప్లాంట్?ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. సోమవారం పాఠశాలలో జరిగిన వేడుకల్లో భాగంగా ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన చెక్కును ప్రధానోపాధ్యాయులు తీగల నరేష్?కు అందజేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ దాతల సహకారం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లెల ప్రసాద్, కార్యదర్శి నాగలక్ష్మి, గంగవరపు లక్ష్మణరావు, రవి,శ్రావణ్ కుమార్, రవి చందర్,రవీందర్ రెడ్డి, జబ్బార్ బుల్లయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా సర్వర్ నాయక్



**ఆలేరు జనవరి 26( ప్రజాజ్యోతి)**

77వ గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కందిగడ్డ తండా పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సర్వర్ నాయక్ జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ఎన్నికవ్వడంతో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సర్వర్ నాయకు ను గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు అధికారులు అభినందించారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

## కంది గడ్డ తండా మూడో వార్డు సభ్యురాలు మాలోతు అఖిలా నరేష్



**ఆలేరు జనవరి 26( ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కంది గడ్డ తండా గ్రామానికి చెందిన మూడవ వార్డు సభ్యురాలు మాలోతు అఖిల నరేష్ 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు 25 మందికి నోటుబుక్స్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శికిరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులకు ముందు ముందు ఏ అవసరం ఉన్న నిర్భయంగా అడగవచ్చు అన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తానన్నారు. అందరి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



పాల ఉత్పదారుల సహకార సంఘం అధ్యక్షులు సాంబిరెడ్డి

ఆలేరు జనవరి 26( ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీకృష్ణ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఆవరణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధ్యక్షులు మల్రెడ్డి సాంబిరెడ్డి సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు. పాల బిల్లు సకాలంలో వచ్చేటట్లు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అశోక్ ,నర్సింలు, బలరాం చంద్రయ్య ,శంకర్, పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవన పెయింటింగ్ కు సహకారం

ఆలేరు జనవరి 26 (ప్రజాజ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కందిగడ్డ తండ గ్రామానికి చెందిన ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నరేష్ నాయక్ పాఠశాల భవన పెయింటింగుకు తన వంతు సహకారం చేసి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులకు గతంలో కూడా సహాయ సహకారాలు అందించమన్నారు. మళ్లీ ఎప్పుడైనా అవసరం వస్తే ముందుండి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

## సుంకరి ఫౌండేషన్ చైర్మన్ విక్రమ్



**ఆలేరు జనవరి 26 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సుంకరి ఫౌండేషన్ చైర్మన్ సుంకరి విక్రమ్ ఆధ్వర్యంలో వందమంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి మీనా భాయ్, పాలకవర్గం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అడ్డగూడూరు తహసిల్దార్ శేషగిరిరావు

**ప్రజా జ్యోతి / జనవరి 26 అడ్డగూడూరు.**

ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం అడ్డగూడూరు తహసిల్దార్ శేషగిరిరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శేషగిరిరావు మాట్లాడుతూ .. పత్రికలు ప్రజా సమస్యలను వెలికి తీసి నిస్వార్థంతో, నిబద్దతతో వార్తలు



రాసి ప్రజల మన్నలను పొందాలన్నారు. ప్రజా జ్యోతి పత్రికకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజా సమస్యలు అధికారులకు చేరవేయడంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి విలేఖరి చిత్తలూరి సుధాకర్, డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావు , ఆర్ఐ ఉపేందర్, సీనియర్ అసిస్టెంట్ నగేష్, రెవిన్యూ అరిగా నాగరాజు సిబ్బంది, విలేకరులు మంటి పెల్లిసతీష్ నోముల ఉపేందర్ కడం రవి ప్రజా ప్రతినిధులు,పలు పార్టీల నాయకులు గూడపు నాగరాజు ములుగురి శివ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణకు మరోసారి ఉత్తమ సేవా అవార్డు

సేవకుగుర్తింపుకోదాడఆర్డీఓసూర్యనారాణకు మరో అవార్డు

కోదాడ టౌన్,జనవరి 26 (ప్రజా జ్యోతి):

కోదాడ ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణకు మరోసారి ప్రతిష్టాత్మక ఉత్తమ సేవా అవార్డు వరించింది. సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమర్థత, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం, ఎన్నికల నిర్వహణ, భూ పరిపాలన, రెవెన్యూ వ్యవహారాల్లో నిష్పక్షపాత వైఖరితో పనిచేసినందుకు గాను సూర్యనారాయణ సేవలను జిల్లా యంత్రాంగం గుర్తించింది. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ఇదే కాకుండా గతంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూడా ఉత్తమ సేవా అవార్డును అందుకున్న సూర్యనారాయణకు ఇది రెండోసారి రావడం విశేషం. వరుసగా అవార్డులు అందుకోవడం ఆయన కర్తవ్యనిష్ఠకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సూర్యనారాయణను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజాసేవలో ముందుండాలని పలువురు ఆకాంక్షించారు.



# ప్రజా జ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అడ్డగూడూరు తహసిల్దార్ శేషగిరిరావు

**ప్రజా జ్యోతి / జనవరి 26 అడ్డగూడూరు.**

ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం అడ్డగూడూరు తహసిల్దార్ శేషగిరిరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శేషగిరిరావు మాట్లాడుతూ .. పత్రికలు ప్రజా సమస్యలను వెలికి తీసి నిస్వార్థంతో, నిబద్దతతో వార్తలు



రాసి ప్రజల మన్నలను పొందాలన్నారు. ప్రజా జ్యోతి పత్రికకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజా సమస్యలు అధికారులకు చేరవేయడంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి విలేఖరి చిత్తలూరి సుధాకర్, డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావు , ఆర్ఐ ఉపేందర్, సీనియర్ అసిస్టెంట్ నగేష్, రెవిన్యూ సిబ్బంది అరిగా నాగరాజు విలేకరులు మంటి పెల్లిసతీష్ నోముల ఉపేందర్ కడం రవి ప్రజా ప్రతినిధులు,పలు పార్టీల నాయకులు గూడపు నాగరాజు ములుగురి శివ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకుడు రాజేష్ మృతి పైన్యాయం కావాలని అడిగినందుకు, బీసీ బిడ్డ మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మ తగలబెట్టడం అగ్రవర్ణాల ఆదిపత్యానికి పరాకాష్ట

## రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పోరుబాట ఆగదు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ




**మునగాల,జనవరి26 (ప్రజా జ్యోతి):--**

కోదాడకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ ను చిత్రహింసలు పెట్టి తన మరణానికి కారణమైన చిలుకూరు ఎస్సై సుధీర్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప లింగం, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని ఉద్యోగ బాధ్యతలు నుండి డిస్మిస్ చేయాలని, రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చలో కోదాడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన కోదాడ మాజీ శాసనసభ్యులు లు బీసీబిడ్డ బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మలు తగలబెట్టడం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దంపతుల అగ్రవర్ణాల ఆధిపత్యానికి పరాకాష్ట అని బిఆర్ఎస్ పార్టీ మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి చెంది రెండు నెలలు కావస్తున్నా రాజేష్ కుటుంబానికి జరిగిన అన్యాయం పై మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలుస్పందించకపోవడంబాధాకరమన్నారు, బాధ్యులపై చర్యలుతీసుకోకుండాఅడ్డుపడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాజేష్ మృతికికారణమైన పోలీసు అధికారులను పాత్రధారులను సూత్రధారులను కాపాడుతూ వస్తున్న మంత్రి ఉత్తమ్ దంపతుల కుట్రకోణాన్ని ఈనెల 24న చలో కోదాడ కార్యక్రమం సందర్భంగా మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ భారీ ర్యాలీ బహిరంగ సభలో బయట పెట్టారన్నారు, దీంతోవ్యక్తిగతంగా తమ యొక్క పదవులకు తమ రాజకీయ ఆధిపత్యానికి కోదాడ హుజూర్నగర్ ప్రజలు ముగింపు పలుకుతారని భయంతో ఉత్తమ్ దంపతులు కోదాడ నియోజకవర్గంలోని వివిధ మండలాలలో కాంగ్రెస్ పార్టీ అగ్ర కుల నాయకులను రెచ్చగొట్టి ఆదివారం బీసీ బిడ్డ మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మల దానానికి పూనుకోవడందురదృష్టకరమన్నారు,ఒక దళిత యువకుడి మృతిపై స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని పోరాడుతున్న బీసీ బిడ్డ మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మల దహనంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రాక్షసానందం పొందటంతప్ప సాధించింది ఏమీ లేదన్నారు, రాజేష్ మృతిలో గత రెండు నెలలుగా జరుగుతున్న ప్రతి విషయం రాష్ట్రవ్యాప్తంగా చర్చ నియాంశమైందని, వాస్తవాలు ఏమిటో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రజల ముందు ఉంచారని, వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారని, అధికార దర్పంతో విర్రవీగుతున్న ఉత్తమ్ దంపతులకు రానున్న కాలంలో ప్రజాకోర్టులో శిక్ష తప్పదు అన్నారు, దేశం మొత్తం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్న వేలకోదాడ నియోజకవర్గంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమలు జరగకుండా, ఉత్తమ్ దంపతుల రాజ్యాంగం అమల్లో అవుతుందా అని వారు ప్రశ్నించారు,చట్టాన్ని రాజ్యాంగాన్ని రక్షించాల్సిన పోలీసులు ఉత్తమ్ దంపతుల రాజ్యాంగానికి తలొగ్గి దళిత వర్గాలపై దాడులు చేసి అక్రమ కేసులు పెట్టి లాకప్ డెత్ చేసి(చంపటం) న్యాయమా అన్నారు రాజ్యాంగ బద్ద పదవులు అనుభవిస్తున్న ఉత్తమ్ దంపతులకుఏమాత్రం రాజ్యాంగంపై నమ్మకం ఉన్న చట్టాన్ని గౌరవించి తక్షణమే వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ఒక దళిత యువకుడు కార్ల రాజేష్ ని అక్రమంగా చిత్రహింసలు పెట్టి చంపిన ఎస్సై సురేష్ రెడ్డిని వారి ఉద్యోగాన్ని ఉన్న విలువ ఒక దళిత యువకుడి ప్రాణానికి లేదని వారు ప్రశ్నించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఎల్పి రామయ్య, ఎల్ నాగబాబు, గట్టు గురుమూర్తి, రాజేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ లేబర్ ఆఫీసులో అవ్యవస్థల అడ్డా!

### ఏసీబీ సోదాల్లో 1,593 పెండింగ్ దరఖాస్తులు బట్టబయలు

### లేబర్ ఆఫీసు పనితీరుపై ఏసీబీ ఉక్కుపాదం వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్

### కోదాడ లేబర్ ఆఫీసులో ఏసీబీ సోదాలు

### 1,593 దరఖాస్తులు పెండింగ్?.. ఆఫీసు నిర్వహణలో తీవ్ర లోపాలు!

**కోదాడ టౌన్, జనవరి 26 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కోదాడ లేబర్ ఆఫీసులో శనివారం ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో పలు కీలక అవకతవకలు వెలుగుచూశాయి.కార్యాలయంలో భారీ సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్?లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు ఏసీబీ అధికారులు ఆదివారం ప్రెస్?నోట్ విడుదల చేశారు.వారు తెలిపిన వివరాల ప్రకారం, లేబర్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్?గా పనిచేస్తున్న తులసీరామ్ ఎలాంటి అనుమతులు లేకుండానే విధులకు హాజరు కాలేదని గుర్తించారు. అంతేకాకుండా, కార్యాలయ రికార్డుల నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నట్లు తేల్చారు.అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వద్ద దరఖాస్తుదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 430 దరఖాస్తులను పెండింగ్?లో ఉంచినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, 2024లో మరణించిన ఒక వ్యక్తికి సంబంధించిన దరఖాస్తు అనుమానాస్పదంగా ఉండటంతో దానిపై ప్రత్యేకంగా విచారణ అవసరమని పేర్కొన్నారు.మొత్తంగా కార్యాలయంలో వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన 1,593 దరఖాస్తులు పెండింగ్?లో ఉన్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఇది కార్యాలయ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతోందని అభిప్రాయపడ్డారు.ఈ అంశాలన్నింటిపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి, తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత శాఖకు, ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కోదాడ లేబర్ ఆఫీసు పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




# ఉత్తమ ప్రతిభకు ప్రశంస పత్రం



ఆలేరు జనవరి 26( ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సిహెచ్సి ఆరోగ్య శ్రీ విభాగం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఆరోగ్య మిత్రాలో విధులు నిర్వహిస్తున్న బొమ్మ సుమాకి జిల్లాస్థాయిలో ఉత్తమ ఆరోగ్య మిత్రగా ఎంపిక చేసి సోమవారం ప్రశంస పత్రం జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా అందుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు వారిని అభినందించారు.

# సబండ వర్గాల అభ్యున్నతి కొరకు కృషి

### టీఎంకే జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్



**ఆలేరు జనవరి 26( ప్రజాజ్యోతి)**

సబ్బండ వర్గాల అభ్యున్నతి కొరకు కృషి చేసినప్పుడే, సమాజ నిర్మాణం పటిష్టంగా జరుగుతుందని, టీఎం కే జే ఎఫ్ , జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేర్ పట్టణంలో సోమవారం టిఎంకె జేఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎలుగల కుమారస్వామి, ఆధ్వర్యంలో కొత్త లక్ష్మణ్ జన్మదిన వేడుకలు , సంఘ సభ్యులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధికి జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీఎం కేజీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాదె వెంకట్, స్థానికులు ఎలుగల ఆంజనేయులు , ఎలుగల వెంకటేష్, ఎలుగల స్వామి, పగడాల రాంబాబు, చిరిగి శ్రీనివాసు , పోరెడ్డి శ్రీనివాసు, పత్తి రాములు, ఎలుగల పాపయ్య, తోట మల్లయ్య , తోట వెంకటయ్య, పూల మహేందర్,పోరెడ్డి ప్రసాద్, ఎలుగల మహేందర్, ఎలుగల భూపాల్, తోట భాస్కర్, తోట బాలరాజు, ఎలుగల శివుడు, సోమిశెట్టి వెంకటేష్ ,బాలరాజు, సత్యనారాయణ, మహేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టిస్ట్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**రామన్నపేట జనవరి 26 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఆర్టిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరుపాక లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కొల్లోజు సోమ నరసింహ చారి, డిపి చారి, జిల్లా జహంగీర్, తరుణ్ వీరాచారి, నీల పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు



# మన ఊరు చరిత్రను మనమే కాపాడుకుందాం : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



మన ఊరు చరిత్రను మనమే కాపాడుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు అనంతరం ప్రభుత్వ నిబంధన మేరకు గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో గల పురాతన చారిత్రక,కట్టడాలను మనమే కాపాడుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.గ్రామ ప్రజలందరూ గ్రామ సభ ద్వారా గ్రామానికి సంబంధించిన పురాతన కట్టడాలను గ్రామ పంచాయతీ స్వాధీనం చేసుకోవాలని గ్రామ సభ ద్వారా తీర్మానం చేశారు.పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టవలసిన పలు అంశాలను గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు. సభలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీప్,పోలె బోయిన విజయ నాగరాజు,మామిడి రామకృష్ణ,నాగవరపు సరస్వతి రాము,బాణాల సతీష్ కుమార్, కాసాని శైలేజ సతీష్, మహీందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపినాథ్, షేక్ నాజియా రియాజ్,ఆర్ఐ మల్సుర్,జిపిఓ కోటయ్య,ప్రజా ప్రతి నిధులు, మాజీ ప్రజా ప్రతినిదులు,అంగన్ వాడి టీచర్స్, పాల్గొన్నారు.

# సెయింట్ విన్సెంట్ పల్లోటి హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



అడ్డగూడూరుజనవరి 26 ( ప్రజా జ్యోతి)

77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సెయింట్ విన్సెంట్ పల్లోటి హైస్కూల్లో ప్రిన్సిపాల్ సెల్వి జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు అనంతరం అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రధాన కూడలిల వద్ద ర్యాలీ నిర్వహించి పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అందులో భాగంగా డ్రగ్స్, మద్యపానం, ధూమపానం, సెల్ ఫోన్ ల వల్ల కలిగి అనర్థాలను వివరిస్తూ సంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ఎఎస్సై ఈశ్వర్, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, సెయింట్ విన్సెంట్ పల్లోటి హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభ్యం

**-- మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ కుమార్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):

మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు అత్యుత్తమ అర్హతలు కలిగి, బోధనా మెలకువలు తెలిసినవారని తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన ఉపన్యాసాలు, నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి.

ముక్తాపూర్ గ్రామం ఆదర్శ గ్రామంగా నిలవాలని, పాఠశాలను మరింత అభివృద్ధి చేసేందుకు గ్రామస్థులందరూ సహకరించాలని పాఠశాల హెడ్?మాస్టర్ పంతులు మధుబాబు, సంగీత లక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, ధారెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ధారెడ్డి మల్లారెడ్డి, సన్న నర్సింహ యాదవ్, కొండమడుగు ఎల్లస్వామి, బీమయ్య, శ్రీరామ్ లింగస్వామి యాదవ్?లతో పాటు ఉపాధ్యాయ బృందం, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నేమ ఫౌండేషన్ జయ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కోదాడ టౌన్, జనవరి 26 (ప్రజా జ్యోతి):**

నేమ ఫౌండేషన్, జయ అకాడమీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలోని 14, 15 వార్డులలో సోమవారం మహనీయుల త్యాగాలను గుర్తు



చేసుకుంటూ ఫౌండేషన్, అకాడమీ సభ్యులు భారత్ మాతాకీ జై, జై హింద్, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చైతన్య, వివేకానంద, యూసుబ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**నడిగూడెం, జనవరి 26, ప్రజా జ్యోతి:**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నడిగూడెం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,ఏవో మల్సూర్, ఏపిఎం దుర్గాప్రసాద్, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ విద్యాసాగర్, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల విజయ నాయక్, విద్యుత్ అధికారి వెంకట్ గణేష్, ఎంఈఓ ఉపేందర్ రావు, గ్రంథాలయం వద్ద సర్పంచ్ దున్నా శ్రీనివాస్, పిఎసిఎస్ నడిగూడెం స్పెషల్ ఆఫీసర్ చంద్రకళ, వెటర్నరీ డాక్టర్ అఖిల, జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జెడ్పిహెచ్ఎస్ బాలికల ప్రధానోపాధ్యాయులు కరుణ, నడిగూడెం పంచాయతీ యలక ఉమారాణి, టిడిపి కార్యాలయంలో గుండు నాగేశ్వరరావు,బిఆర్ఎస్ కార్యాలయంలో బోనగిరి ఉపేందర్, ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తమ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాజీ వార్డు సభ్యులు పాతకోట్ల రాము గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధిలు, మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు,విశ్రాంత ఉద్యోగులు,అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు , ఫీల్డ్ అసిస్టెంట్ లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఉత్తమ మీ సేవా ఆపరేటర్ అవార్డు అందుకున్న ప్రవీణ్

కోదాడ టౌన్, జనవరి 26 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4500 మీసేవా కేంద్రాలలో అత్యుత్తమ, అత్యధిక సేవలను అందించిన ఆపరేటర్ గా సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన పద్మావతి మీసేవా కేంద్రం నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్ ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయి ఎలెక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ(ఈఎస్డి) అధికారులు సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని ఈ ఎస్ డి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ప్రవీణ్ కు ఈ అవార్డును ఈఎస్డి స్టేట్ కమీషనర్ రవికిరణ్ అందజేశారు.మీసేవ కేంద్రం ద్వారా ప్రజలకు అత్యధిక సేవలను, తక్కువ సమయంలో, మెరుగైన సేవలను పారదర్శకంగా అందిస్తున్న ప్రవీణ్ ను అధికారులు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ రవికిరణ్ మాట్లాడుతూ ఇతర మీసేవా కేంద్రాల నిర్వాహకులు ప్రవీణ్ ను ఆదర్శంగా తీసుకోవాలని , ప్రభుత్వం అందించే సర్వీసులను ప్రజలకు వేగవంతంగా అందించాలని కోరారు. కాగా ప్రవీణ్ ఈ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల మీసేవా ఆపరేటర్ల సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు మండవ వీరబాబు, గొట్టిపాటి శ్రీకాంత్, కుక్కడపు గురవయ్య, రాజు, యర్రబాతి ప్రసాద్, బుర్రా శంకర్, గంధం రాము, మీసేవా ఆపరేటర్లు, హర్షం వ్యక్తం చేశారు.



## నాంపల్లి లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నాంపల్లి,జనవరి,26(ప్రజాజ్యోతి):మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో రామకృష్ణ శర్మ, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గూగులోత్ దేవాసింగ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై లింగారెడ్డి, గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ నక్క చంద్రశేఖర్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ కర్నాటి నాగరాజు ,ఆదర్శ పాఠశాల, కేజీబీవీ, కృష్ణవేణి స్కూల్, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో,పార్టీ కార్యాలయాలలో,బస్టాండ్,అంగడి బజార్ సెంటర్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాంధీజీ స్కూల్ విద్యార్థులు మహనీయుల వేషధారణలు, అతి పెద్ద జాతీయ పతాకంతో వీధుల్లో తిరుగుతూ దేశభక్తిని చాటారు. ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 26 నవంబర్, 1949న ఆమోదించబడి, 26 జనవరి, 1950 నుండి అమలులోకి వచ్చిందని తెలిపారు. భారత రాజ్యాంగం రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టిందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా రాజ్యాంగం నిలిచిందన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం , సౌభ్రాతృత్వం మన దేశానికి బలమైన మూల స్తంభాలు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామల వెంకటేశం, వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసిల్దార్ స్రవంతి

**గరిడేపల్లి,జనవరి 26,(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించా రు.మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు,ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ స్రవంతి,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సరోజ, పోలీస్ స్టేషన్లో ఎస్సై చలికంటి నరేష్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు,గ్రావ ంపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు,గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అప్పు అడిగేందుకు వెలితే .. ఆయువు తీశారు

### - చంపి హోటల్లోనే పాతిపెట్టిన నిందితులు
### - 24 గంటల్లోనే కేసును చేదించిన హాలియా పోలీసులు





**హాలియా,జనవరి26(ప్రజా జ్యోతి)**

కూలినాలి చేసి పైసా పైసా కూడా పెట్టుకుని నమ్మకంతో అప్పు ఇచ్చిన పాపానికి డబ్బులు అడిగేందుకు వెళ్తే వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసు పై ఆశపడి వృద్ధురాలిని అతి కిరాతకంగా హత్య చేసి గోతి తీసి పాతిపెట్టిన సంఘటన హాలియా పట్టణంలో సంచలనముగా మారింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హాలియా పట్టణంలోని రెడ్డి కాలనీలో ఒంటరి జీవితం గడుపుతున్న సుంకిరెడ్డి అనసూర్య ( 65) గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటూ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నది.ఈ క్రమంలోనే హాలియా పట్టణంలోని దేవరకొండ రోడ్డు లో గల ధనలక్ష్మి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని చిన్నపాక రాములు కు మృతురాలు అనసూర్యమ్మ గత కొన్ని రోజుల క్రితం కొంత మొత్తం డబ్బులు అప్పుగా ఇచ్చింది.కాగా డబ్బులు అడిగేందుకు ఈనెల 24వ తేదీన ఉదయం సమయంలో ఇంటికి వెళ్ళగా డబ్బుల కోసం గొడవపడ్డ నిందితులు మృతురాలి మెడలో ఉన్న పుస్తెలతాడు పై ఆశపడి నిందితుడు చిన్నపాక రాముల భార్య ధనలక్ష్మి పెద్ద కుమారుడు గౌరీ లు కలిసి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో ఉన్న కత్తిపీటతో అనసూర్యమ్మ తలపై గట్టిగా మొదగా అక్కడికక్కడే కూలిపోవడంతో అదే కత్తిపీటతో అనసూర్యమ్మ గొంతు కోసి హత్య చేసి హోటల్ లోనే గోతి తీసి పాతిపెట్టారు.ఎవరికి అనుమానం రాకుండా నిందితులు గత రెండు రోజులుగా హోటల్ బందు చేసి స్థానికంగానే తిరుగుతున్నట్లుగా గుర్తించారు.అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను పట్టుకొని విచారించగా హామీ హత్య చేసినట్లుగా ఒప్పుకున్నట్లు హాలియా సీఐ సతీష్ రెడ్డి తెలిపారు.నిందితులను ఘటన స్థలానికి తీసుకువచ్చి రెవెన్యూ అధికారుల సమక్షంలో పాతిపెట్టిన మృతదేహానికి పంచనామా నిర్వహించారు.పట్టణంలో సంచలనముగా మారిన అనసూయమ్మ హత్య 24 గంటల్లోనే ఎస్ ఐ సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో కేసును చేదించారు. నిందితులు తప్పించుకోకుండా పథకం ప్రకారమే వ్యవహరించిన పోలీసులను స్థానికులు అభినందించారు.

## డిజిటల్ బోధనతో విద్యార్థులకు మేలు

### మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



**రామన్నపేట, జనవరి 26 ప్రజాజ్యోతి**

విద్యార్థులకు డిజిటల్ విద్యను అందిస్తే పోటీ ప్రపంచంలో ముందుంటారని వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ క్లాసులు బోధించడం కోసం గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి 30 వేల రూపాయల తన సొంత నిధులతో స్మార్ట్ టీవీని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాలకు బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిజిటల్ విద్య ద్వారా విద్యార్థులకు ఆడియో-విజువల్ లెర్నింగ్ మెటీరియల్, జాతీయ స్థాయి పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందనీ అభిప్రాయపడ్డారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని, మేధోశక్తిని పెంచేందుకు తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్, ఉప సర్పంచ్ మిరియాల రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు పళ్ళే మోహన్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవంలో హాజరైన చింతల తండా గ్రామ సర్పంచ్ శారద

దేవరకొండ,పీ ఏ పల్లి మండలం జనవరి 26,(ప్రజా జ్యోతి)

చింతల తండా గ్రామపంచాయతీ 77వ గణతంత్ర దినోత్సవంలో అంగన్వాడి సెంటర్లో మరియు గ్రామ పంచాయతీలో గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరిగింది అనంతరం సర్పంచ్ శారద మాట్లాడుతూ ముందుగా 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వాలను గౌరవిస్తూ మహనీయుల త్యాగాలను స్మరిస్తూ దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరు పునారింకితం కావాలని, భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతి ఒక్కరి ఆత్మగౌరాన్ని కాపాడుతూ రూపొందించుకున్న రాజ్యాంగం అమలుకి వచ్చిన ఈ శుభవేళ దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అని అన్నారులి లిఈ కార్యక్రమంలో చింతల తండ సెక్రెటరీ గణేష్, సర్పంచ్ రామావత్ శారద రాములు (రామావత్ రఘు నాయక్), ఉప సర్పంచ్ రామావత్ లాలు నాయక్, మరియు వార్డు రామావత్ శారద (రాంబాబు నాయక్)మెంబర్లు, రామావత్ హనుమ మాజీ సర్పంచ్ రామావత్ శ్రీను నాయక్ మాజీ ఎంపీటీసీ రామావత్ సుజాత హనుమ మాజీ ఉప సర్పంచ్ మోహన్ నాయక్ గ్రామ పెద్దలు రామావత్ నాగేష్ నాయక్, రామావత్ దసర్య పాల్యా బాల నాయక్ నాయకులు రామావత్ సురా నాయక్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రామావత్ మోహన్ నాయక్, రామావత్ రమేష్ రామావత్ బిచ్య నాయక్, చింతల తండా ఆశ వర్కర్ మరియు ఆగన్వాడి చింతల తండ గ్రామపంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యేతో కలిసి గణతంత్ర వేడుకల్లో జిల్లా పెరక సంఘం ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్ధన్



**కోదాడ టౌన్, జనవరి 26 ( ప్రజా జ్యోతి):**

గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం కోదాడ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పెరిక సంఘం ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్దన్ వర్మ ను గ్రంథాలయం వద్ద జరుగుతున్న వేడుకల్లో ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జనార్ధన్ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డికి,పట్టణ సిఐ శివశంకర్,ఎస్ఐ సుధీర్ కు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేశాన్ని ప్రేమిద్దాం రాజ్యాంగాన్ని గౌరవిద్దాం

**హాలియా,జనవరి26(ప్రజా జ్యోతి)**

హాలియా పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.తహసిల్దార్ కార్యాలయంలో యం.రఘు పోలీస్ స్టేషన్ లో సీఐ ఎస్ ఐ సతీష్ రెడ్డి, సాయి ప్రశాంత్ లు జెండా ఆవిష్కరించారు. కార్యాలయాల్లో అంతకుముందు మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు.అటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.వివిధ పాఠశాలల్లో ఆయా డైరెక్టర్ లు ప్రిన్సిపాల్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,ఎండిఓ సుజాత మాజీ



కౌన్సిలర్లు వర్ర వెంకటరెడ్డి, అన్నేపాక శ్రీనివాస్,ప్రసాద్ నాయక్,తక్కెళ్ళ పల్లి సైదులు , వేంపటి శ్రీనివాస్,నకిరేకంటి సైదులు మాదిగ,మార్కెట్ డైరెక్టర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా నే రాష్ట్రానికి శ్రీ రామ రక్ష.

**మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్.**

**కాంగ్రెస్ పార్టీనీ వీడి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు.**

**నడిగూడెం, జనవరి 26, ప్రజా జ్యోతి:**

గులాబీ జెండా నే రాష్ట్రానికి శ్రీ రామ రక్ష అని కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వల్లపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 100 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ....

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఎవరు అడిగినా అడగకపోయినా అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలిపారన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, సాగునీరు, తాగునీరు వంటి ఎన్నో పథకాలు అమలు చేసి వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు.టీఆర్ఎస్ పాలనలో ఎండాకాలంలో కూడా చెరువులు నిండుకుండలాగా కనిపించేవని, కానీ నేడు వర్షాకాలం వచ్చినప్పటికీ చెరువులకు నీరు చేరుతున్న దాఖలాలు కనిపించడం లేదని ఆయన విమర్శించారు.కేసీఆర్ ప్రభంజనంలో ఎలాగైనా గెలవలేమని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ, మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చలేదని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం



ప్రజలకు అందించిన అనేక సంక్షేమ పథకాలను కూడా కొనసాగించడం లేదని ఆయన ఆరోపించారు. పాలనను మరచిపోయి కమీషన్ల పై దృష్టిపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పోయిందని అన్నారు. బీర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దున్న సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉపేందర్,అనంతుల మహేశ్,వెంకన్న,వీరబాబు,మేకల గంగరాజు,రఫీ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**నూతనకల్.. జనవరి 26 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మారెడ్డి రాజబహదూర్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను రైతుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి రైతులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు.జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలను పిచ్చి బార్డర్లో సైనికులు మన యావత్ భారతదేశాన్ని కాపాడడానికి అహర్నిశలు ఎలా శ్రమిస్తున్నారో, దేశంలోని ప్రజలందరికీ తిండి పెట్టడానికి రైతులు అంతే శ్రమ చేస్తున్నారని రైతుల యొక్క శ్రమను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఆ సదుద్దేశంతోనే వ్యవసాయ క్షేత్రంలో ఆ జాతీయ జెండాను ఎగరవేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానంలో రాజశేఖర్ రికార్డు.. గణతంత్ర వేళ మానవత్వం

**కోదాడ టౌన్,జనవరి 26 ( ప్రజా జ్యోతి):**

కోదాడ ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం గొప్ప సంస్కారమని స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు కొనియాడారు. సోమవారం పట్టణానికి చెందిన ఓ వ్యక్తి అనారోగ్యంతో అత్యవసరంగా 'ఓ పాజిటివ్' రక్తం కావాలని కోరగా, ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్ వెంటనే స్పందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుమల బ్లడ్ బ్యాంకులో ఆయన రక్తాన్ని అందజేశారు. రాజశేఖర్ ఇప్పటి వరకు 44 సార్లు రక్తదానం చేసి ఆపదలో ఉన్న ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యాదా సుధాకర్, వెంపటి వెంకటరమణ, పత్తి నరేంద్ర, వంగవీటి రామారావు, బొగ్గరపు రామ్మూర్తి, రవికుమార్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొని రాజశేఖర్?ను ఘనంగా అభినందించారు.



# ప్రశంశ పత్రం అందుకున్న చెట్టిమల్ల ప్రశాంత్

**చింతపల్లి జనవరి 26(ప్రజాజ్యోతి)**

ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో విశేషంగా ప్రతిభ కనబర్చిన అధికారులకు మరియు సిబ్బందికి ప్రశంశ పత్రాలు అందజేశారు.ఇందులోనే భాగంగా చింతపల్లి రెవెన్యూ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేషన్ గా విధులు నిర్వహిస్తున్న చెట్టిమల్ల ప్రశాంత్ వివిధ శాఖల అధికారులు శాలువలతో సన్మానించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రోత్సాహించి,కొత్త ఓటర్ల నమోదు విధి నిర్వహణలో కీలకపాత్ర పోషించిన ప్రశాంత్ ను ఎన్నికల సంఘం గుర్తించడంతో సోమవారం ఆర్డీవో రమణా రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బాలునాయక్ చేతులమీదుగా జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రశంశ పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ జమున మాధవరెడ్డి,డిఏఓ ఆయూబ్,ఎస్.హెచ్.పి హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలి

కోదాడ రూరల్. జనవరి 26( ప్రజాజ్యోతి) విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో రాణించి పుట్టిన గ్రామానికి చదువుకున్న పాఠశాలకు మంచు గుర్తింపు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి బాలాజీ అన్నారు. మండల పరిధిలోని గణపవరం ప్రాథమిక పాఠశాలలో జనవరి 26 రిపబ్లిక్ డే కి పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో



గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు గ్రామానికి చెందిన క్రీస్తు శేషులు కామిశెట్టి వీరభద్రయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు భోజనం ప్లేట్స్ ఇవ్వడం జరిగింది. ఈ ప్లేట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఇలా ప్రోత్సహించటం వలన వారు చదువుతోపాటు వివిధ రంగాలలో రాణించటానికి ఎంతో దోహదపడుతుందని వారు అన్నారు. క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్.

**నడిగూడెం ,జనవరి 26, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండల కేంద్రనికి చెందిన వల్లెపు శ్రీను ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు గ్రామ శాఖ అధ్యక్షులు బోళ్ల నర్సిరెడ్డి వెల్లడించారు. సోమవారం ఆయన పార్టీ నాయకులతో మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినందుకు పార్టీ నుండి శ్రీను ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు పార్టీ లో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేసిన పార్టీ నాయకులను విమర్శించిన పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు గ్రామం లో కాంగ్రెస్ పార్టీని ఎవరూ విడలేదని గతంలో టిడిపి టీఆర్ఎస్ నుండి మళ్ళీ టిఆర్ఎస్ పార్టీలకు తిరిగి వెళ్లారని వారి వల్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నాయకత్వంలో గ్రామం ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పందిరి కళావతి వెంకటరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను మండల కార్యదర్శి వేపూరి సుధీర్ మాజీ ఎంపిటిసి గుండు శ్రీను నాయకులు పల్లపు శ్రీను గుండు విజయ తదితరులు ఉన్నారు రామారావు శ్రీరాముల శ్రీను కత్తి విజయ్ సోమనబోయిన అంజయ్య పల్లపు గోపాల్ షేక్ జలాలుద్దీన్ తరుణ్ రెడ్డి శ్రీకాంత్ దినేష్ విజయ్ సామద్ ఆసిఫ్ తదితరులు ఉన్నారు.



# క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

**340 విద్యార్థులకు పెన్నుల సెట్ బహూకరణ**

**గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్**

రామన్నపేట,జనవరి 26 ప్రజా జ్యోతి

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని వెల్లంకి సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం వెల్లంకి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం నేర్పరచుకొని దాని సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ డాక్టర్లుగా ఎదిగి తల్లిదండ్రులకు గ్రామానికి పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా తమ సొంత డబ్బులతో 340 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 50 రూపాయల విలువైన పెన్నుల సెట్టును బహుకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పరేడ్ అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో




పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, కూరేళ్ళ నరసింహాచారి ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్ లక్ష్మీ హ్యాండ్లూమ్స్ అధినేత తూడి మురళీధర్,ఏఏపిసి చైర్మన్ ఉదయ రాణి, వార్డు సభ్యులు నకిరేకంటి నరేష్, గువ్వగోని మల్లమ్మ, మిర్యాల జగన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుంకిశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నాంపల్లి, జనవరి, 26 (ప్రజా జ్యోతి):మండలంలోని సుంకిశాల గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ కలకొండ దుర్గయ్య జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రూ. 4 లక్షలు ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గది కొరకు రూ.2.50 లక్షలు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నూతన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు,నారాయణరెడ్డి,ఆంజనేయులు, కొండల్, రాములు లచ్చయ్య వెంకటేష్, వెంకటయ్య ఉపసర్పంచ్



రజిత వెంకటేష్, వార్డు సభ్యులు మౌనిక సుఖేందర్, అరవింద్, సునీత శేఖర్, రమ్య శేఖర్, హెచ్ఎం పారిజాత , శ్రీలత, సుమతమ్మ పాల్గొన్నారు.

# పోచంపల్లిలో మువ్వన్నెల జెండా రెపరెపలు

భూదాన్ పోచంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి)

పట్టణ, మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణం, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో సోమవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్?లో ఎస్సై భాస్కర్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అంజన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే వివిధ గ్రామాల్లో ఆయా సర్పంచ్?లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తు చేశారు.

# మహనీయుల త్యాగాలు మరువలేనివి

చింతలపాలెం, మేళ్లచెరువు జనవరి 26 (ప్రజా జ్యోతి) చింతలపాలెం మండల పరిధిలోని రేవూరు గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ జునెబోయిన గురవయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలని, గ్రామాభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాలీబాల్, స్కిప్పింగ్ రోప్స్, టెన్నికాయిట్ రింగ్స్ తదితర క్రీడా సామగ్రిని అందజేశారు.



# ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పాఠశాల సెయింట్ జోసఫ్ ప్రిన్సిపల్**

నాగార్జునసాగర్ జనవరి 26 ప్రజా జ్యోతి నాగార్జునసాగర్?లోని సెయింట్ జోసఫ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమం దేశభక్తి భావాలతో ఉత్సాహంగా సాగింది. పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ లలితా శ్యామల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారత జాతీయత, దేశభక్తి, అభివృద్ధి, క్రమశిక్షణ వంటి విలువలను విద్యార్థులు జీవితాంతం పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, మార్చ్ పాస్ట్, పిరమిడ్ ప్రదర్శనలతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తిలో అత్యున్నత కార్యదక్షతతో పాటు నిబద్ధత ప్రదర్శించిన ఉపాధ్యాయులు శివకుమార్, మల్లేశ్వరి లకు పాఠశాల యాజమాన్యం ప్రతిభా పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఫాదర్ మధుబాబు, సిస్టర్ శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చారు.

# పాలకవీడులో 77వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

**పాలక వీడు, జనవరి 26(ప్రజా జ్యోతి):**

పాలకవీడు మండల కేంద్రంలో సోమవారం రోజున 77వ ఘన తంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జండా ఆవిష్కరణలు చేసి జాతీయ గీతం ఆలపించటం జరిగింది. , తాశీల్దార్ కార్యాలయంలో తాశీల్దార్ కమలాకర్, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ కోటేష్, గ్రామపంచాయితీ లో గ్రామ సర్పంచ్ వల్లి సుజాత, మండల పరిషత్ కార్యాలయంలో ఎం పి డి ఓ లక్ష్మి, జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఎం ఇ ఓ ఇంజమూరి కాటయ్య, మండల పరిషత్ పాఠశాల లో బాబు జాతీయ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పలు కార్యాలయాల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగం సాక్షిగా... ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా..!

**పేద ప్రజల కోసం 5 రూపాయలకే భోజనం ఏర్పాటు 400 కోట్లతో మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి**

**ఒక్క రూపాయి అవినీతి చేసినట్టు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం**

**మున్సిపాలిటీలో లబ్ధి పొందేందుకు ఫేక్ ప్రచారాలతో ప్రతిపక్షాల హడావుడి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

మిర్యాలగూడ, జనవరి 26,( ప్రజాజ్యోతి ): రాజ్యాంగం సాక్షిగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తానని, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళతానని మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో అతిత్వరలో అన్నపూర్ణ అభయహస్తం పథకంలో భాగంగా స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి సహకారంతో వివిధ పనుల నిమిత్తం మిర్యాలగూడ కు వచ్చే ప్రతీ పేదవాడి కడుపు నింపే లక్ష్యం తో 5 రూపాయలకే భోజనం అందించేలా ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు. నన్ను నమ్మి నియోజకవర్గం ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా సీట్ల కేటాయింపుజరిగిందన్నారు. రిజర్వేషన్ల లో అన్యాయం జరిగిన వారికి నామినేటెడ్ పదవుల్లో న్యాయం జరిగేలా చోరవ తీసుకుని న్యాయం చేస్తానన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నా పదవి కాలం పూర్తయి వరకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని, లేకపోతే నేను వచ్చే ఎన్నికల పోటీ చేయన న్నారు. మిర్యాలగూడ కు మంజూరైన ఫ్లైఓవర్లు శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటికీ పనులు మొదలు పెట్టలేకపోవడా నికి కొన్ని సాంకేతిక కారణాల వల్ల ప్రారంభం కాలేదని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. గత పాలకులు అసెంబ్లీ ఎన్నికల్లో లబ్దికోసం బడ్జెట్ ఆమోదం లేకుండా పనులు మంజూరు చేసి, టెంకాయ కొట్టి చేతులు దులుపుకున్నారే తప్ప ఎలాంటి పురోగతి లేకుండా పోయిందన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ రెండు సంవత్సరాల కాలంలో వాటన్నిటికీ బడ్జెట్లో నిధులు ఆమోదింప చేయించి టెండర్లు పెట్టించి శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు ప్రస్తుతం మున్సిపాలిటీలో లబ్ధి పొందేందుకు సోషల్ మీడియా లో అసైక్యాలు ప్రచారం చేయిస్తున్నారని వాటికి తాను స్పందించబోనని అన్నారు. ఆరోపణలు చేసే వారికి నిజంగా దమ్ముంటే నిరూపించాలని సవాల్ చేశారు. తాను రాజకీయ విమర్శలు చెయ్యనని, అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరి సలహా సూచనలు పరిగణలలోకి తీసుకొని మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం సేవకుని లాగా ఉంటానన్నారు. మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు దూసుకుపోతున్నామన్నారు .పట్టణ సుందరీకరణ ధ్యేయంగా 400 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. పట్టణంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా 11 నూతనంగా వాటర్ ట్యాంకులను నిర్మిస్తున్నామ న్నారు. 173 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, 93 కోట్లతో పట్టణంలోని చివరి కాలనీల వరకు తాగునీటి పైప్ లైన్ల నిర్మాణం, ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. సుమారు ఏడు కోట్లతో పెద్ద చెరువు చిన్న చెరువుల సుందరీకరణ పనులు, 16 కోట్ల వ్యయం తో పట్టణంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు మురికి కాలువలు నిర్మాణం చేపట్టామన్నారు. 15 కోట్ల వ్యయంతో మిర్యాలగూడ నుండి తడకమళ్ళ వరకు సిక్స్ లైన్స్ రోడ్డు పనులు, పట్టణంలోని ప్రధాన రహదారులలో 41 కోట్ల వ్యయంతో విద్యుత్ దీప అలంకరణలు రోడ్ల సుందరీకరణ చేపడుతున్నామన్నారు. ఏడు కోట్ల వ్యయంతో పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా సుందరీకరిస్తున్నామని, ట్రాఫిక్ ని నియంత్రిం చేందుకు శెట్టిపాలెం నుండి యాద్గార్ పల్లి మీదుగా కోదాడ - జడ్చర్ల హైవే వరకు సుమారు 70కోట్ల వ్యయంతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, ఫ్లైఓవర్ సుందరీకరణ పనులు చేపడుతున్నామన్నారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు చేరువ చేసేందుకు నిరంతరం పర్యవేక్షిస్తూ మరో వంద పడకలతో నూతన భవన నిర్మాణం పూర్తి కావొచ్చిందని, అతి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఇప్పటికే గతానికి భిన్నంగా నూతనంగా 5 డయాలసిస్ మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చామ న్నారు. పలు జబ్బులను నయం చేసే నయం చేసే అధునాతన పరికరాలను 11 కోట్లతో ఏరియా ఆసుపత్రికి మంజూరు చేయించా మన్నారు. అవి త్వరలో అందుబాటులోకి వస్తాయి. ఇప్పటికేప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి గణనీయంగా పెరిగిందన్నారు. 200 కోట్ల వ్యయంతోమిర్యాలగూడ కి ఇంటిగ్రేటెడ్రెసిడెన్షియల్ స్కూల్ ని మంజూరు చేయించామన్నారు. పట్టణంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చేందుకు సంబంధిత మంత్రిని ఒప్పించి సాంక్షన్ చేయించామన్నారు. ఆటో డ్రైవర్లనుఆదుకునేందుకు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామన్నారు. పట్టణంలో కోతులు, కుక్కల బెడదను తొలగించేందుకు సుమారు 70 లక్షలతో ఏబీసీ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నాంమని, ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక కొరత తీరేందుకు సాండ్ బజార్ ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో ప్రతి కాలనీకి తాగునీటి వసతులు, సీసీ రోడ్లు, మురికి కాలువల ఏర్పాట్లు, చేసేందుకు అంకితభావంతో పనిచేస్తున్నామన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపంలోని గాంధీ పార్క్ పాఠశాల పక్కన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు అన్ని వసతులతో విశ్రాంతి మందిరాన్ని ఏర్పాటుచేస్తున్నా మన్నారు. 29 కోట్ల వ్యయంతో





పట్టణంలోని ప్రకాష్ నగర్, బంగారుగడ్డలో రెండు బస్తీ దావఖానాల ను ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయించామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఆర్టీసీ బస్టాండును ఆధునీ కరించేందుకు చర్యలు చేపట్టామని, గంజాయి, మాదకద్రవ్యాల మత్తుకు యువత బానిసలు కాకుండా పోలీసులతో మానిటరింగ్ చేస్తూ కట్టడి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా ముస్లిమ్స్ కోసం రెండు కోట్ల వ్యయంతో షాది ఖానా నిర్మాణం చేపట్టేందుకు పనులు ప్రారంభించాం..క్రైస్తవుల కోసం 50 లక్షల వ్యయంతో గ్రేవి యార్డ్ నిర్మాణం చేపట్టనున్న మన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ , లైటింగ్ నిర్మాణం కోసం 15 లక్షలు, ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో వాకింగ్ ట్రాక్, లైటింగ్ నిర్మాణం కోసం 25 లక్షలు నిధులు మంజూరు చేయించాం పనులు మొదలుపెట్టను న్నామన్నారు. తాను బ్యాగులు మోసి, కోట్లు కూడా పెట్టిన వాడిని కాదని, ప్రజాదరణతో రాజకీయాలకు వచ్చానని అన్నారు. రాజకీయాల్లో ఉన్న లేకున్నా అనుక్షణం ప్రజాసేవకే తన జీవితం అంకితం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ , డి ఇ వెంకన్న, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మైత్రి కుటీర్ గేటెడ్ కమ్యూనిటీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



రామన్నపేట,జనవరి 26 ప్రజా జ్యోతి

మైత్రి కుటీర్ గేటెడ్ కమ్యూనిటీలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ అధ్యక్షులు ఎడ్ల నరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రటరీ సుద్దాల ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులు మేక మహేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బీరెల్లి వీర ప్రసాద్, కోశాధికారి రామ్?మోహన్ రావు మరియు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

పాలకవీడు, జనవరి 26(ప్రజా జ్యోతి):

పాలకీడు మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగం నిర్మాణ 77 వసంతాల గణతంత్ర వేడుకలు ఘనంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది పాలకీడు తహసీల్దార్ జండా ఆవిష్కరణ చేసి డా" బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత,మాతంగి సోమయ్య, ఏసురత్నం, నాగరాజు కమలహాసన్, రాములు, వెంకటయ్య,జ్యోతి, లక్ష్మి,తదితరులు పాల్గొని గణతంత్ర వేడుకను ఘనంగా నిర్వహించారు.






# భారత జవానుకు ఘన సన్మానం....



నాగారం జనవరి 26 ప్రజా జ్యోతి.

నాగారం బంగ్లా గ్రామానికి చెందిన కీ.శే (యల్మకంటి సైదులు) - ఉమా గార్ల కుమారుడు యల్మకంటి యశ్వంత్ గౌడ్ గారు ఇటీవల బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ విభాగం లో (బీఎస్ఎఫ్ జీడీ కానిస్టేబుల్ ) గా సెలెక్ట్ అయి హర్యానా రాష్ట్రంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా నాగారం బంగ్లా సర్పంచ్ భయం సుజాత - వెంకన్న ఆధ్వర్యంలో యశ్వంత్ గౌడ్ ను గ్రామస్తుల అందరి సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత - వెంకన్న గారు మాట్లాడుతూ మన గ్రామ బిడ్డ యశ్వంత్ గౌడ్ దేశానికి సేవ చేసే కొలువు కొట్టడం మన గ్రామానికి గర్వకారణం అన్నారు. యశ్వంత్ గౌడ్ స్ఫూర్తితో గ్రామంలో ఉన్న యువత మరిన్ని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ సెక్రెటరీ అరుణ్ గారు మాట్లాడుతూ చిన్నతనంలోనే తండ్రి ని కోల్పోయిన యశ్వంత్ గౌడ్ తల్లి కాయ కష్టం చేసి చదివించి ప్రయోజకుడిని చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చీరిక నరేందర్ రెడ్డి , వార్డు సభ్యులు, నాగారం బంగ్లా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నల్లగొండ జనవరి 26 (ప్రజా జ్యోతి )

77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.

అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగ ఆత్మను పరిరక్షిస్తూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే పోలీసు సిబ్బందికి, జిల్లా ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ రమేష్ నల్గొండ డి.ఎస్.పి శివరాంరెడ్డి,ఎస్బి సిఐ రాము, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చింతలపాలెం జనవరి 26 (ప్రజా జ్యోతి)

:- చింతలపాలెం మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా పలు మండల ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు గ్రామ పంచాయతీ కార్యాలయల్లో, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతలపాలెం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సోమపంగు సూరయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వి వి రామచంద్రరావు, చింతలపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సై సందీప్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. చింతలపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పులిచింతల ప్రాజెక్టులు వద్ద తెలంగాణ జెన్ కో లో ఎస్ఈ దేశ్యా నాయక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి, జంగాల పుల్లయ్య, అర్ఐ ఆత్రేయ, వాసు, ఉస్తేల నారాయణరెడ్డి, సుందరమౌలేశ్వర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

